M. R. Ry.,

O/c

Reg. No. M. 2580.
సంవత్సరం చందా రు. 4-0-0 లు.




నెల్లూరుజిల్లా జమీందారి రైతు సంఘ పక్షమున ప్రకటింపబడు వారపత్రిక.

సంపుటము ౧ | ఆదివారము 29-6-1930 నెల్లూరు. | సంచిక ౧౫

## ముల్లు–మొగ్గ.

హాలికుడు.

---

కృష్ణరావుగారి ఛాన్సులు—

ఇక యీమారు ఎన్నికలలో మన జిల్లాలో పోటీచేయగలవారు యెవరున్నారు అని వెదకితే తిక్కవరపు రామిరెడ్డి ఆమంచర్ల సుబ్బకృష్ణరావు గారలు ఇద్దరూ చట్టున మనస్సుకు స్ఫురిస్తున్నారు.

§ § §

రెడ్డిగారు ధీమంతులనుకొంటున్న యిప్పటి సభ్యులతో ఢీకొనటానికి అన్నివిధముల తగి ఉన్నారు. వివరణ యెరిగి కావలసినంత ధనము వెదజల్లగలిగిన లక్ష్మీసంపన్నత యెన్నుకొనబడిన వారి నుండి హానుభూతిని గుంజగలిగిన సౌలభ్యప్రసక్తి; నేర్పయినపలుకు; దేశారాధనలో ఒక సంవత్సరం శిక్ష ననుభవించిన కాంగ్రెసు వాసనలు; మాటచెప్పి చేయించుకోగలిగిన పలుకుబడి; యీయన కెందారు యెరుగట్టగలిగిన ధనికులైన బంధుకోటి ఇవి అన్నియు రెడ్డిగారి అభ్యర్థిత్వమునకు జయము కూర్చగలిగిన చతురంగబలము. కానీ, యిప్పుడు వారి శరీరస్థితిలో ప్రచారమునకు కడంగజాల రను కొంటాను. ప్రచారమునకు యెన్నికకు ప్రాణవాయువు కావున, అది లేనిదే రెడ్డిగారి ఇతర సన్నాహాలు ఫలప్రదము కానేరవు. మరిన్ని రెడ్డి గారు పోటిచేయ దలచుకోలేదని తెలుస్తున్నది. రైతాంగమునకు ఇది పెద్దదెబ్బ.

§ § §

వీరి తరువాత ప్రజాసామాన్యమునకు కొంచెమో గొప్పో చేయగలిగినవారు, ప్రజాపక్షము వహించగలిగినవారు కృష్ణరావుపంతులుగారొక్కరే! ఏడు రాజ్యాల నేర్పుతో పాలించగలిగిన ప్రాత మితవాదగణంలో వన్నెకెక్కగలిగినవారు. ప్రజాసంస్థల పాలనమునందు ఇంతటి దీక్ష అనుభవము గలిగినవారు మనమండలమున లేకపోవుట అటుండనిచ్చి ఆంధ్రదేశములోగూడ మోవర్ల

---

జమీందార్ల వారి

సహాయకులు

నియోజక వర్గములకు

గావించిన ద్రోహము!!

---

లోకల్ బోర్డ్సు చట్ట చర్చలో భూస్వామి భరించని క్రొత్త సుంకమును రైతుపై నెట్టినారు.

---

ఇక ఎస్టేటుల్యాండు అక్టు సందర్భమున ఇంతకంటే మేలు చేస్తారా!

మీ ప్రతినిధులైన

జమీందార్లు.

---

రామచంద్రారెడ్డిగారు ఇందు ఏంచేసినారో తెలుసునా?

---

పంతులు తరువాత గణనీయులు వీరే! వీరియోగ్యతలను పన్నాలుబెట్టుట అవశ్యక కార్యం. అయితే ఇక గెలువగలిగిన అవకాశాలను పరికిస్తాం.

కౌన్సిల్‌లో ఇంతవరకు ప్రజాభిప్రాయానికి భిన్నంగా తలాడించినా కూడా యెరుగమి, గత యెన్నికలలో కాంగ్రెసువారి అగుటచే సాహాయ్యముగా వీరికి యెక్కువ. బ్రాహ్మణేతర శంఖారావం జిల్లాలో లేవదీస్తారేమో! బ్రాహ్మణులను తమ పక్షములో చేర్చుకోవలెనని నిర్ణయించుకొన్న జస్టిసువారు యిందు నోరు మూసికొనివుండుట నైతికధర్మము. అది లెక్కచేయనిచో యిప్పుడు మండలమున నున్న పదవులనన్నిటి ఆక్రమించుకొన్న బ్రాహ్మణేతర ప్రముఖులు స్వజాతులకు త్రవ్వి బెట్టిన గనివర్గ ఏది! నోరు మెదల్పజాలని బ్రాహ్మణేతరుల ఉపేక్షించి బెట్టుసరి అయిన భయంతో గర్హించాలని చాటే అగ్రజాతులకు ఆశ్రయం యిచ్చినవారెవరు యిప్పుడు? అట్లగుచో బ్రాహ్మణుడైననేమి తదితరుడైననేమి?

§ § §

కృష్ణరావుగారికి రామచంద్రారెడ్డిగారి ప్రతిపక్షవర్గమంతా చేయూతయిస్తుంది. ఇది మహాశక్తిప్రదమైనదని అందరికీ తెలుసును. జిల్లాఅంతా రెడ్డిగారికి ఒక్కటే. పంతులుగారికి ఒక్కటే వస్తుంది. రెడ్డిగారికివచ్చినన్ని సింగల్ ఓట్లు పంతులుకు వున్నవి. ఇక ప్రతిగ్రామంలో ముఖ్యముగా పరమట బ్రాహ్మణకరణాల ఆధిక్యతజాస్తి. ప్రచారం లేకుండానే వారు ఆనాడు పదిమందిని తోలుకొని వచ్చి ఓటు వేయిస్తారు. యిక మనము పిలిచినా పలుకువదలిరారు. యిదిగాక మండలంలోవున్న బ్రాహ్మణ అధికార్లు, ప్లీడర్లు స్వంతఖర్చులతో ప్రచారం ఫలప్రదంగా సాగిస్తారు. యిక జమీందారీ గ్రామాలలో కొన్ని సింగల్ ఓట్లు; అంతటా ఒక ఓటు పంతులుగారు కోరితే రైతుసంఘము యిప్పించవలసివుంది. తమమాటలాడగలిగిన ఆయన ఒక్కరు అందుండినా వారికి పదివేలు. యిట్టి సందర్భాలలో పంతులుకు 80 పాళ్లు జయం ఘాటము!

# జమీందారీ రైతు: లోకల్ బోర్డ్సు చట్టము.

---

రైతుమాత్రమే భరించవలసిన క్రొత్తశిస్తు.

శాసనసభా సభ్యులు గానుండిన

శ్రీ విశ్వనాథ దాసు మహాశయులు.

---

జమీందారీ రైతు సమస్యయందు కడు శ్రద్ధవహించి సతతము పోరాడుచున్న శ్రీ దాసుగారి అమూల్య వ్యాసము నిందు పొందుపరచుచున్నాము. నూతనచట్టము వలన రైతు కెక్కువ పన్నును భరింప వలసి వచ్చుచున్నది. గ్రామములలో వైషమ్యములు ప్రబలమగుచున్నవి. సెలెక్టు కమిటీవారి సూచనలు సామాన్యరైతుకు ప్రాతినిధ్యము వహించిన భూస్వాములు తమ్ము ఎన్నుకొన్న నియోజకవర్గమునకు ద్రోహము చేసి ఎదిరించిరి. "కావున ఎట్టి సందర్భములలో నైనా రైతు ఆశయముల నెరవేర్పగలిగినవారిని శాసన సభలకు పంపవలయునని" దాసుగారు క్రింది వ్యాసమున ప్రబోధించిరి.

## లోకల్ బోర్డ్సు చట్టచరిత్ర.

స్థానిక స్వపరిపాలనా శాసనమున జమీందారీరైతుకు చైతన్య పూర్ణమైన ఆసక్తిగలదు. 1884 సంవత్సరపు లోకల్ బోర్డ్సుచట్టము సంస్కరణముల ప్రవేశమునకు ముందు 1920 లో ప్రప్రథమున సవరింపబడినది. ఈ సవరణ చట్టమును మరల సవరించుటకు అనధికారసభ్యులు తీవ్రప్రయత్నము లొనరించుచుండిరి. స్థానిక స్వపరిపాలనా శాఖా మంత్రి 1923 అ ప్రాంతముల యీ సవరణచట్టము గొనివచ్చెదనని వాగ్దానము గావించియుండిరి. అదే విధముగ ఒకబిల్లును తయారుచేసి ప్రజా విమర్శనమునకుగా ప్రచురింపబడినది గాని, వెంటనే అది ఎటులనో అదృశ్యమైపోయినది. 1929 లో మరియొక సవరణచట్టమును ప్రభుత్వము ప్రకటించినది. 1930 లో ఇది శాసనము గావింపబడినది. ఇందలి స్థానిక స్వపరిపాలనాంశముల నటుండనిచ్చి ప్రస్తుతము ల్యాండుసెస్సులు తదితర పన్నులు జమీందారీరైతును ఎంతవరకు బాధించుచున్నవో ఆ విషయమును మాత్రమే యిపుడు విచారించెదను.

## సవరణచట్టము—రైతుభారము.

పాత శాసనముప్రకారము కిస్తుగట్టే ప్రతిరూపాయమీదను ఒక అణా ల్యాండుసెస్సు వసూలు చేయబడుచుండినది జమీందారీగ్రామములలో సగము రైతుదగ్గర వసూలుచేయుచుండ ...గమును భూస్వామి భరించుచుండినాడు. ...మున యీ సెస్సు 0—1—6 లకు హెచ్చింపబడినది. ఇందు 0—0—3 లు జిల్లాబోర్డువారును 0—0—3 తాలూకాబోర్డువారు విధించెడివారు దీనితోగూడ 1920 సంవత్సరపు ప్రాథమిక విద్యాశాసనముప్రకారము ప్రతితాలూకా బోర్డుకును తన యిష్టానుసారము ప్రతిరూపాయకును మరి 0—0—3 ల అధికసెస్సును విధించుటకు అధికార మొసంగబడినది. ఈ విధముగా 1929 అంత్యములో ప్రతిరూపాయకు ల్యాండుసెస్సు 0—1—0 లోకల్ బోర్డు శాసనము (1920) క్రింద జిల్లా, తాలూకాబోర్డులు విధించగలిగిన సెస్సు 0—0—6 తాలూకాబోర్డుల విద్యావిషయక సెస్సు 0—0—3. కుల్లు 0—1—9 లు రైతు భరింపవలసివచ్చినది. 1929 సంవత్సరపు సవరణచట్టము యీసెస్సుపై మరియేడున్నర పైసలు హెచ్చించుటకు (మొత్తము 0—2—4½) సూచించినది. దీనిని భూస్వాముల ప్రతినిధులు, రైతు ప్రతినిధులు చేతులుగలిపి నిరోధించిరి. అందుపై ఒక సమాధానము కుదిరినది దీని ప్రకారము హెచ్చింపు సెస్సును తీసివేసి లోకల్ బోర్డు చట్టప్రకారము యిష్టానుసారమైన 0—0—6 సెస్సును నిబంధనగా చెల్లింపవలసినట్లు జేసిరి.

## సెలెక్టు కమిటీవారి సూచనల నిరాకరణము.

సెలెక్టు కమిటీయందు క్రింది ప్రశ్నలను గూర్చిన సవరణలు సమాలోచింపబడినవి:—

1. పర్మనెంటు సెటిల్మెంటు నిబంధనల ప్రకారము నైతికముగ భూస్వాములు ఎంతవరకు బాధ్యులో అంతవరకు పూర్తిగ ల్యాండు సెస్సు భరించి; భూస్వాములే రైతుయొక్క ఆరోగ్య విద్యావిషయములను వహించవలయును,

2. ప్రభుత్వప్రకటనల ప్రకారము రైతు వారి పట్టాదారు పంటలో పదియునపాలును మాత్రమే చెల్లించుచుండ భూస్వామి ఫలితములో చెరిసగమును లాగుకొనుచుండుటచే అన్ని సెస్సులను భూస్వామి రెండుపాళ్లు, రైతు ఒక్కపాలు భరించవలయును.

3. భూస్వాములు తెలిపిన ల్యాండుసెస్సు, చివరి వాయిదాలెక్కలు గ్రామములో ప్రకటింపబడవలయును. భూస్వామి ఇనాములు మొదలగు వాటివిషయమై తెలిపిన లెక్కలను రైతు సరిచూచుకొనుటకును, సరియైనరీతిని ల్యాండుసెస్సును తెలిసికొనుటకును, ప్రతి మూడేండ్లకాలము గడచినంతరము మిగిలిపోయిన మొత్తమును ముజరాగ్రహించుటకును యీ లెక్కలు రైతుకు సహాయభూతముగ నుండవలయును.

4. పంచాయితీ సంస్థలలో జిల్లా అవరేజివిలువ ప్రకారముగాక స్థానికవిలువప్రకారము ల్యాండుసెస్సుల గుణింపవలయును.

## భూస్వాములు రైతులకు చేసిన మహాద్రోహము.

ఈ సవరణల బాగోగుల, న్యాయాన్యాయములను ఇసుమంతయు విచారింపకయే భూస్వాములు వారి అనుకూలస్థుల సహాయముచే వీటినన్నిటిని ఓడగొట్టిరని తెలిసికొనుటచే పాఠకులకు కొంత ఆశ్చర్యము కలుగవచ్చును. ప్రజాప్రాతినిధ్యమును వహించిన జమీందారులందరూ ఏకమై రైతుల కేకొలదిమేలునో గూర్చగలిగిన యీ సవరణలన్నిటిని నిరోధించి, తమ నియోజకవర్గములకు ద్రోహముచేసి ఓడగొట్టిరి.

## క్రొత్తశిస్తు రైతేభరించవలయును.

ప్రభుత్వము యీ విషయమున భూస్వాములతో చాలఅపవిత్రమైనసహకారమును చేసి క్రొత్తగా విధింపబడిన 7½ పైసల సెస్సును విరమించుకొని క్లాసు 75 ప్రకారము [భూస్వామినుండి ఏస్వల్ప ప్రతిఫలమునుగాని కోరకయే ల్యాండు ట్యాక్సు అను ఒక నూతనపద్ధతిని సృష్టించినది.] లోకల్ బోర్డు సవరణచట్ట సెలెక్టు కమిటీయందు సభ్యుడనుగా నేనువ్రాసిన యీ క్రింది భిన్నాభిప్రాయమునందలి భాగములు పరిస్థితుల చక్కగ ప్రదర్శింపగలవు:—

## ఒక అమూల్య భిన్నాభిప్రాయము.

"దీనికితోడు ఇంతవరకు యిష్టానుసారమైన జిల్లాబోర్డు తాలూకాబోర్డులవారి అరుపైసల సెస్సు యిప్పుడు నిబంధనగా చేయబడినది. ఇంకేమంటె అరిష్టమేమన భారతదేశమున ఏరాష్ట్రమునగాని ఇంతవరకు కనివిని యెరుగని ఒక నూతనవిధమైన భూమిశిస్తును స్థానికముగా విధించుటకు కల్పింపబడినది. 72-2 సెక్షనుప్రకారము గ్రామ పంచాయితీ స్థానికప్రభుత్వమువారి అనుమతిపై భూమిపై ఎంతశిస్తునుగాని క్రొత్తగా విధించవచ్చును.

## క్రొత్తశిస్తు జమీందార్లకు లాభము.

"ఇది గ్రామములలో స్పర్థలను పెంపొందించుటకు అనుకూలముగా ఉపయోగింపబడగలదని భయపడుచున్నాను. మరియు అచట నివసించని గ్రామస్థుని మీదకూడ ఇదే విధింపబడగలదనుభీతి, యిష్టానుసారమైన 7½ పైసల అధికశిస్తును విధించు ప్రభుత్వబిల్లుకంటే యీవిషయమున సెలెక్టు కమిటీవారి సూచనలు చాల అరిష్టదాయకములుగను, పురోభివృద్ధికి భంగకారకములుగను నున్నవి. పంచాయితీలు విధించగలిగిన శిస్తు పరిమితికి

ప్రభుత్వమునకు ఒకపాద్దు విస్వరము చేయుటయేగాక, పన్ను మొత్తము భూస్వామిదగ్గరనుండి వసూలుచేసి రైతువారి పట్టాదారులకంటె చాలరెట్లు అధికముగ పన్ను చెల్లించుచున్న జమీందారీ రైతు పన్నుభారమును తగ్గించి సహాయపడుచున్నది. కాని, యీ నూతన పంచాయతీ శిస్తు విధానములో భూస్వాములకు భాగముండదు.

"ఇతర రాష్ట్రములకంటె ఇచట భూమిపై విస్తారిశిస్తు విధింపబడియున్నను, మొట్టమొదట భూమిపై రెండువిధముల శిస్తులను విధించగలిగిరను ఖ్యాతి మదరాసునకే చెందుచున్నది. ప్రతి గ్రామమునందును రైతుగట్టు పన్నును మూడేండ్లకొకమారు ప్రకటించి, నిరుపేదను, అక్షరజ్ఞానశూన్యుడగు రైతు తాను ఎంత అధిక పన్నును కట్టవలయునో, లెక్కల సరిచూచిన తరువాత ఎంత ముదరావచ్చునో మొదలగునవి తెలిసికొనునట్లు చేయవలయునను స్వల్పసహాయక సవరణలుగూడ నిరాకరింపబడినవి. ఈమాటికి అనుకూలత బెంగాలు పెన్ అట్టెందుగలదు. ఇట్లు సెలెక్టు కమిటీలో అధిక సంఖ్యాకులు ప్రభుత్వమునకుగాని, భూస్వాములకుగాని ఏట్టి అసౌకర్యమునైనా, అసమ్మతినైనా కలిగించకూడదని మూర్ఖపుపట్టును బట్టిరి"

## రైతుకు స్వంతప్రతినిధులుండవలయును.

రైతు తన తాను రక్షించుకొనవలయు నన్నచో శాసనసభలలోను, అసెంబ్లీలోను తనకు అనుకూలించు స్వంతప్రతినిధుల కలిగి యుండవలయునని పై అంశములన్నియూ ప్రత్యక్షముగ విశదీకరించుచున్నవి. ఇప్పటివరకు జరిగిన విధముననే రైతు తన నియామకపు ప్రతినిధులచేతనే తన ఆశయములను భగ్నము గావించుకొనుచో రైతే యీ అభిశాపమంతటికిని అర్హుడగుచున్నాడు.

---

# రాజకీయములలో అధ్యాత్మికాదర్శములు.

---

ఒక ఆంగ్లేయుడు మహాత్ముని ప్రసంశించుట.

---

జార్జి ఎం. ఎల్. డేవిస్‌గారు ఇంగ్లండులో ప్రచురింపబడుచున్న "స్పెక్టేటరు" పత్రికలో యిట్లు వ్రాయుచున్నారు:—

### గాంధి ఉద్యమము బ్రిటీషు చరిత్రలో నేరమా.

నేను భారతదేశమున జరుగుచున్న జాతీయ విప్లవనాయకులపై బ్రిటీషుపత్రికలు నిరంతము గురిపించుచున్న అపదూరు నిందా వర్షములనుండి బయటబడి స్పెక్టేటరు వ్రాతలజూచుచో కొంత ఊరట గలుగుచున్నది. మనపరాసుమిత్రులు మనలను విశ్వాసఘాతకులనుటకు సంశయించుటలేదు. ప్రతిపక్షులు వేషధారితనము మనల కలవరపరచుచున్నదని విశ్వకంఠముగ చాటుచున్నారు. యిప్పుడు గాంధిగారు ఆయన అనుచరులు గావించు ఆందోళనము బ్రిటీషు చరిత్రయందు నేరములగునా అను విషయమును సమాలోచించుటకు యీ అంశములే మనలను ప్రోత్సహించగలవు. గతయుద్ధసమయమున యిప్పటి ప్రధాని మాంసే మ్యాక్డొనాల్డుగారు యుద్ధము కూడదని తీవ్ర ప్రచారము గావించుచుండిరి. అహింస బోధించినందులకు బలవంతముగ సైన్యములో చేర్చుకొనుటను విమర్శించినందులకు కొందరు అవమానములశిక్ష విధింపబడినది.

### శాసనధిక్కారుల గుంపు.

ఈశాఖలో పరిణత బుద్ధునగు రాజకీయనేత్త లాడ్ జార్జిగారు మొదట వేల్సునందు సాత్విక నిరోధనాయకుడై శాసనముధిక్కరించమని ప్రచారము జేసినారు. ఐర్లండునందు 1920 లో దోపిడిగాండ్రను, హంతకులని పిలువబడు చూడినారు. శాంతి పత్రమున చేవ్రాలు జేసి 1930 లో మంత్రులైరి. విప్లవకారుడు క్రాంవెల్ సగౌరవముతో కామన్సు భవనమునకు ఆబేకిముధ్య శిలావిగ్రహముగ నిలువబడియున్నాడు. బ్రిటీషువారి "టీ" పన్నునిరాకరణము, మొదలగు అశాస్త్రీయ కార్యములుగావించిన అమెరికా స్వాతంత్ర్య యోధుడు వాషింగ్టన్ లండనులో శిలావిగ్రహమును గలిగియున్నను ఎవరుగాని ఆయనను ప్రశ్నించుటలేదు.

### గాంధి అందరికంటె అధికుడు.

కానీ, నేడు భారతదేశమున ఒక నాయకుడు ప్రకాశించుచున్నాడు. ఈయన మ్యాక్డొనాల్డుకంటె తీవ్రశాంతివాది. (పసిఫిస్టు.), ల్యాన్సుబరీకంటె ఎక్కుడు సాంఘికన్యాయవాది, లాయిడు జార్జికంటె ఎక్కుడు జాతీయావేశము అంతరాత్మహక్కులు గలవాడు, మైకేలు కాలిన్సుజార్జి వాషింగ్టన్లకంటె స్వజన స్వాతంత్ర్యయమునకు సాహసించువాడు. కానీ ఇంతవరకు మనపాశ్చాత్య నాయకులు అవలంభించిన భావముగాని ఆయుధములనుగాని గాంధి ఉపయోగించకయే వీటిని సాధించగలుగుచున్నాడు.

గాంధిగారి అధ్యాత్మికాదర్శములు ఉపద్రవములను, శిక్షలను స్వయముగ తానే అనుభవించుట అనునదియే మన ఆరాధన, భక్తికి ఆయనను అర్హుని చేయుచున్నవి. యూరపునందు ప్రతిదేశమునందును రక్తమయ విప్లవములు జరుగుటచేతను, నేటి పితూరీదారులు రేపు సర్వాధికారముగల నియంతలగుచుండుటచేతను, నేటిగాంధిగారి విధానమును నూతన దృక్పథముతో పరిశీలించి నేటిరాజకీయములు అనంతరుల రాజకీయములతో మేళవింపజేయుటకు ఒకవిధానమును వెదకవలసియున్నది.

---

# నెల్లూరు జిల్లా జమీందారి రైతుల సంఘము.

---

కార్యనిర్వాహక సమావేశము.

---

పై సంఘ కమిటి మీటింగు 6–7–1930 తేది సాయంత్రం 3 గంటలకు నెల్లూరు, గాంధిచౌకులోని "జమీందారీరైతు" పత్రిక ఆఫీసులో జరుగును. గాన కమిటిసభ్యులెల్లరు విచ్చేయ ప్రార్థన ప్రత్యేక వుత్తరములు వ్రాయుటకు అవకాశము లేదు గాన సభ్యులుతప్పక విచ్చేయ ప్రార్థన.

చర్చింపబడువిషయములు.

1. రాబోవుయెలక్షనుకు మనరైతుల ప్రతినిధిని నిర్ణయించుటకు ఆలోచించుట.

2. కమిటిసభ్యులలో కలిగిన ఖాళీలను భర్తీచేయుట.

3. ఇతర ముఖ్యవిషయములు.

ఇట్లు,
నెల్లూరు వెంకట్రామానాయుడు,
సంఘకార్యదర్శి.
నెల్లూరు, 25–6–

---

# సైమను కమీషనువారి నిరాశాపూర్ణమైన నివేదిక.

## బాధ్యతలేని కేంద్ర ప్రభుత్వము—స్వతంత్రములేని రాష్ట్రప్రభుత్వము.

గవర్నరులకు ఇప్పటివలెనే అసాధారణాధికారములు—నామినేషను పద్ధతి నిలిచియుండుట.

కమదూళ్ళవేళలో సైన్యమును భారతీయులవశముచేయు చిహ్నములేవు.

అసెంబ్లీస్థానే ఫెడరేటెడ్ అసెంబ్లీయుండును. శాసనసభవారు దీని సభ్యుల ఎన్నుకొందురు. ప్రత్యేక నియోజకవర్గముండును. ఓటు అధికారము హెచ్చింపబడినది. బర్మాను వేరుచేయవలెను. నూతనముగ రాష్ట్రవిభజనము చేయవలెను. మంత్రివర్గమున అధికారులుందురు. స్టేట్‌కౌన్సిల్‌సభ వుండును. శాసనసభల క్లుప్తకాలము 5 ఏండ్లు. కాలక్రమమున సంస్థానాధీశులు పాల్గొనగలిగిన ఆల్ ఇండియా ఫెడరేషన ఒకటి నియమింపబడును.

### వివరణములు.

24 తేది సైమన్ సంఘనివేదిక రెండవభాగము 316 పేజీలసంపుటి ప్రకటింపబడినది.

1930 మే నెల 27 తేదిని సంఘ సభ్యులు ఈ నివేదికపైని సంతకములుచేసిరి. అందరును ఏకగ్రీవముగా నామోదించిరి. ఈ నివేదికలో 12 భాగములున్నవి. కమీషన్‌వారు ఇట్లు వ్రాయుచున్నారు.

భారత రాజ్యాంగవిధానమునుగూర్చి మేము సూచనలుచేయుటలో ప్రతిసూచనకును పరస్పర సంబంధ ముండునట్లే చేసియున్నాము. కావున వీనిని విమర్శింప గోరువారు వీటన్నిటిని సమగ్రముగా పరిశీలించి విమర్శింపవలెను.

### అర్థాలు తెలుపబడిన సూచనల చేయలేదు.

ప్రస్తుతము భారత దేశమునకు యీయదగిన అధికారములకంటె హెచ్చు అధికారము నిచ్చితిమని కొందరు భావింపవచ్చును! గాని, మాసూచనలను ఆమూలాగ్రముగ పరిశీలించిన పిమ్మట యివి అన్నియును యీయదగినవేయని అట్టివారుకూడ ఒప్పుకొందురని మేము నమ్ముచున్నాము.

రాజకీయార్హతలగూర్చి విచారణచేయుపద్ధతి పనికిరాదు. «ఇపుడు ఏర్పరుపబడనున్న నూతన రాజ్యాంగ విధానమునందు స్వయముగ క్రమక్రమాభివృద్ధినొందు అవకాశములు మధ్య బడి యుండవలెను.

పన్నిదశవర్షములకొకసారి భారతీయుల రాజకీయార్హతలనుగూర్చి పరిశీలించుచుండుటవలన భారతీయుల రాజకీయ జీవితములకును, నూతన సంస్కరణముల అభివృద్ధికిని చాల నష్టము గలుగును. ఈ పదియేండ్ల అనంతరము వచ్చెడి నూతన సంస్కరణములలో తమకు కలుగు లాభనష్టములగూర్చియే ప్రతి సంఘమువారును ఎదురుజూచుట తటస్థించినది. అందువలన ప్రతిసంఘమును తన స్థానమును బలపరచుటకు తీవ్ర ప్రయత్నములు చేయసాగుటచే వివిధ సంఘములలో స్పర్థలు చాల ప్రబలమైనవి.

### భారత ప్రభుత్వ పరమావధి.

భారత దేశముయొక్క రాజకీయపరమావధిని 1917 ఆగస్టు 20 తేదిని చేయబడిన ప్రకటనలో బ్రిటిష్ దొరతనమువారే నిర్ధారణచేసియున్నారు. కావున క్రమముగా ఆ పరమావధి లభింపగల్గుటకు తగిన ఏర్పాటులన్నియును యిపుడు చేయబడనున్న రాజ్యాంగ విధానమునందు చేరియుండవలెను. కేవలము బ్రిటిష్‌యిండియా మాత్రమేగాక భారతదేశము యావత్తునుకూడ అట్టి అభివృద్ధిని బడయగల్గినపుడే బ్రిటిష్ సామ్రాజ్యమునందలి యితర దేశములతో సమానమగు సంస్థానమును భారత దేశము బడయగలదు. ప్రపంచమునందలి వివిధ దేశములలో భారతదేశముకూడ నొక్కటియని ప్రకటింపబడుటవలన మాకింక ఐక్యత బలము చేకూరుచున్నది. భారతదేశమునందు వేరు వేరు ప్రాంతములలో జాతి, మతము, భాష, విజ్ఞానము, శరీర దారుఢ్యము, శీతోష్ణభేదము మున్నగునవెన్ని యుండినను, యీ భేదములు ఎంతమాత్రము పరిగణింపబడదగినవి గావు. భారతదేశమంతటను శాంతిసంపదలు నెలకొనవలెనని మందుగా బ్రిటిష్ యిండియా ప్రజలకును, సంస్థానముల ప్రజలకును సామరస్యము చేకూరవలెను.

### ఫెడరల్ రాజ్యాంగవిధానము

భారత జాతియొక్క మహాశక్తిని బ్రిటిష్ యిండియాను పరిపాలించువారును సంస్థానములను పరిపాలించువారును ఎంతమాత్రమును నలక్ష్యము చేయగూడదు. గావున «ఫెడరల్ సిస్టము" అనగా స్థానిక స్వతంత్రముగల వివిధరాష్ట్రముల సంఘీభావములో గూడిన కేంద్రప్రభుత్వము ఏర్పరుప వలయును. చరమదశయందు బ్రిటిష్ యిండియాయును సంస్థానములును ఏకీభవించుట ముఖ్యావశ్యకమై యుండినను, ప్రస్తుతము సంస్థానాధిపతులు బ్రిటిష్ యిండియా ప్రజలతో ఏకీభవింపవలెనని సంస్థానాధిపతులను నిర్బంధించుట కెట్టి అవకాశము లేదు. అటుల ఏకీభవించుట తమకు లాభదాయకమని సంస్థానాధిపతులు గ్రహింపగల్గినపుడు సహేతుకములును, న్యాయబద్ధములునగు, షరతులపైని వారటుల బ్రిటిష్ యిండియా ప్రజలతో ఏకీభవించుటకు తగిన అవకాశమును నూతన రాజ్యాంగవిధానములలో గలుగజేయవలెను.

### రాష్ట్రీయ స్వపరిపాలనము.

ప్రజలు రాష్ట్రీయ స్వపరిపాలనము నిపుడు హెచ్చుగా కోరుచుండుటకు రాష్ట్రీయాభిమానము ముఖ్యకారణమే యైనను అందులకు కొంతవరకు యితర కారణములుకూడ తోడ్పడుచున్నవి. మొదటిది భారత ప్రభుత్వ స్థానమగు ఢిల్లీనగరము మిక్కిలి దూరముగానున్నది. రెండవది భారత శాసనసభకు లభించిన సౌకర్యములకంటె రాష్ట్రీయ సంఘసభలకు యిదివరకు హెచ్చు సౌకర్యములు లభించియుండుటచే తమకు సంపూర్ణ స్వపరిపాలనముకూడ నొసగవలెనని వారు కోరుట కవకాశము గల్గినది. మూడవది ఆయా రాష్ట్రములందున్న ప్రజలలో అధిక సంఖ్యాకులగువారు యొక్కువ సదుపాయములను బడయవలెనను ఆశతో యుండుటవలనకూడ రాష్ట్రీయ స్వపరిపాలనము కోరబడుచున్నది. కాని రాష్ట్రములలో స్వపరిపాలనమును ఏర్పరచుటకు ప్రస్తుతమున్న రాష్ట్రవిభజనము అనుకూలముగాలేదు. అందువలన రాష్ట్రములను మరల విభజించుట అవసరమై యున్నది.

బర్మాదేశము యిండియాదేశములోనిది కాదు. ఈ రెండుదేశములకు లాభనష్టములు సమానములు గావు. కావున వెంటనే యీ రెండుదేశములను విడదీయుట యత్యవసరము. మొత్తము భారతదేశముయొక్క సమాభివృద్ధికి అనుగుణ్యమైన కనిష్ఠ పరిమాణముగల స్వపరిపాలనము ప్రస్తుతము రాష్ట్రముల కొసగవలెను అటులచేసినచో రాష్ట్రములకు ప్రత్యేక స్వతంత్రజీవితము లభింపగలదు. మరియు నూతన ఫైడరల్ రాజ్యాంగ విధానమునకట మూలాధారములు కాగలవు.

## ఓటర్లసంఖ్యను పెంచుట.

ముందుగా ఓటర్లసంఖ్యను ప్రతినిధులసంఖ్యను వృద్ధి నొందించిననేగాని, జనసామాన్యములో ముఖ్య సంఘములవరకు రాష్ట్రమునకు సంబంధించిన పరిపాలనమును పరిశీలించుటకు తగిన అవకాశము లభింపదు. గావున ఓటర్ల సంఖ్యను ప్రతినిధుల సంఖ్యను వృద్ధి నొందింపవలెను.

## భారతకేంద్ర ప్రభుత్వాభివృద్ధి.

రాష్ట్రముల విషయమున బ్రిటిష్ దేశము నంపిన పార్లమెంటు విధానములు అమలులో పెట్టుటకు తగిన అవకాశము కలుగజేయుటకు మేము ప్రయత్నించితిమిగాని, అందువలన ఏర్పడు నట్టి అధికసంఖ్యాకుల అభిప్రాయానుగుణ్యముగ పరిపాలనావర్గముల నిరోధించుటకు గవర్నరుయందు కొన్ని ప్రత్యేకాధికారము లుండవలెనని మేము సూచించితిమి. ముఖ్యముగా అల్పసంఖ్యాకులను కాపాడుటకును, క్రమ విధానమును సంరక్షించుటకును గవర్నరుకు ప్రత్యేకాధికారము లుండవలెను. ఒకపక్షమువారే కార్యనిర్వాహకవర్గమువారుగా నుండుటయును, ప్రజలచేతనే ఎన్నుకొనబడిన ఫెడరల్ అసెంబ్లీ సభ్యులలో అధిక సంఖ్యాకుల తీర్మానముపైననే ప్రతి విషయమునందును ఎగ్జిక్యూటివ్ వర్గమువారు ఆధారపడియుండుటయును, ప్రస్తుతస్థితిలో భారతదేశమునందు పెట్టదగిన పద్ధతి గాదు. స్వదేశసంస్థానముల ప్రభుత్వములు నిరంకుశములై యున్నవి రాష్ట్రీయ ప్రభుత్వములు ప్రజాయత్తములై యున్నవి. కావున సంస్థానములును రాష్ట్రములును ఫెడరల్ అసెంబ్లీలో పాల్గొనవలెననిన, రాష్ట్రములకు అత్యధికమగు స్వాతంత్ర్యమును, ముఖ్యముగా నొసగవలసియుండును. అప్పుడు సెంట్రల్ గవర్నమెంటు స్వపరిపాలనము గల వివిధ రాష్ట్రముల పక్షమున దేశమంతటికిని సంబంధించిన కొన్ని విషయములను మాత్రమే పరిష్కరింపదగిన సంస్థగా నుండదగును. కావున ఫెడరల్ అసెంబ్లీలో సభ్యులు రాష్ట్రీయసంఘములచేతనే ఎన్నుకొనబడవలయును ప్రజలందరిచేత యెన్నుకొనబడకూడదు. అందువలన వివిధరాష్ట్రముల అభివృద్ధినిబట్టియే భారత ప్రభుత్వాభివృద్ధి ఏర్పడవలసియున్నది. గాన ఇపుడే భారతప్రభుత్వమునకు సంపూర్ణ వివరములుగూడిన ఒక నూతన విధానమును నిర్ణయించుటకు తగిన అవకాశములేదని మేము తలచుచున్నాము.

## రాష్ట్రీయప్రభుత్వముల అధిపతులకు ప్రబలాధికారము.

భారతదేశమునందు కోట్లకొలది ప్రజల ప్రాణవిత్తములు ముఖ్యముగా సమర్థమగు ప్రభుత్వముపైననే పూర్తిగా ఆధారపడియున్నవి. అందుకొఱకు రాష్ట్రీయ ప్రభుత్వములలో గవర్నరులకును యిండియా ప్రభుత్వములో గవర్నరుజనరల్‌నకును, సంపూర్ణమును, విస్తారమునగు అధికారము ముఖ్యముగానుండవలెను. స్వపరిపాలనమునకు సంపూర్ణావకాశ మొసంగవలెననియే మేము కోరెదము. కాని, దానికి భంగము కల్గినయెడల పరిపాలనమును నిరంతరాయముగా కొనసాగించుటకు మరియొక అధికారి యుండకతప్పదు. భారతదేశమునందు అల్పసంఖ్యాకములగు సంఘములు మిక్కిలి హెచ్చుగానున్నవి. అట్టి బలహీనములైన అల్పసంఖ్యాకములగు సంఘములను కాపాడుటకు గవర్నరుజనరల్‌ను గవర్నరులును తమ అధికారమును యీ విషయమున నిష్పాక్షికముగా వినియోగింపవలసియున్నది.

## రాష్ట్ర విభజనము.

రాష్ట్రములను మరల విభజింపవలెను. బేహార్ రాష్ట్రమునందు ఎట్టి లెజిస్లేటివ్ కమిటీ ఏర్పరుపబడియుండునో అట్టి కమిటీని సింధు రాష్ట్రమునందుకూడ ఏర్పరుపవలెను. నూతన సంస్కరణము అమలులోనికి వచ్చుటకుముందే రాష్ట్రవిభజనము జరుగవలెను. ఇందులకు ఇండియా ప్రభుత్వమువారు రాష్ట్రముల సరిహద్దులను నిర్ణయించుటకొక సంఘమును ఏర్పరుపవలెను.

## రాష్ట్రీయ ప్రభుత్వములో మార్పులు.

ప్రతి రాష్ట్రమునకును తగిన అభివృద్ధికల్గుటకు విశాలావకాశముల నొసంగుచు, అన్ని రాష్ట్రములు కలిసి పనిచేయుటకు తగిన రాజ్యాంగవిధానము నేర్పరచుటయే ఉత్తమపద్ధతియని మేము నమ్ముచున్నాము. ఇది సహజమగు క్రమాభివృద్ధివలననే కలుగును. గాని ఒక్కసారిగా సర్వాధికార మొసంగునట్టి కృత్రిమపద్ధతివలన లభింపజాలదు.

## ద్వంద్వపాలనము అంతరింపవలెను.

ప్రారంభమునందు ప్రజలకు బోధించుటకు ద్వంద్వ పరిపాలనము అవసరమేయగును. కాని యీ ద్వంద్వ పరిపాలనమును ఎల్లకాలమును కొనసాగించుచున్నయెడల మంత్రులకును, కార్యనిర్వాహక సంఘ సభ్యులకును, ప్రాతికూల్యము కలుగుట మంత్రులు కేవలము ప్రభుత్వమువారి చేతిబొమ్మలని ప్రజలు మంత్రులను నిందించుట తటస్థించును. కావున, ఇక రాష్ట్రములో మంత్రివర్గములు "యూనిటరీ" గానే అనగా రాష్ట్రీయ ప్రభుత్వముయొక్క విధానమునకు మంత్రివర్గములోని వారందరునుకూడ బాధ్యతను వహించుచుండవలెను. రాష్ట్రీయ పరిపాలన మంతయును, రాష్ట్రీయ మంత్రివర్గముపైననే ఆధారపడియుండును. ఈ మంత్రివర్గమువారిని గవర్నరే నియమించుచుండును. ప్రతి రాష్ట్రమునందును రాష్ట్రీయసభకు ఎన్నుకొనబడినవారే మంత్రులుగానుండవలెనని మా అభిప్రాయము కాదు. ఎన్నుకొనబడనివారినికూడ ఒకరిద్దరిని గవర్నరు, మంత్రివర్గమునందు నియమింపవచ్చును. అటుల నియమింపబడినవారు శాసనసంఘమునందు అధికారరీత్యా సభ్యులగుదురు. వారుకూడ మంత్రులనియే పిలువబడుదురు. ఇట్టి నియామకమును ఏ గవర్నరైన చేయగోరినచో రాజప్రతినిధి ఆజ్ఞప్రకారము చేయవలసియుండును.

శాసనసభలవారు మంత్రులజీతములను తగ్గించుటకును, తీసివేయుటకును తగిన అధికారముండకూడదు. మంత్రులజీతములను మార్చవలసి వచ్చినను చట్టము మూలముననే దానిని మార్చవలెను.

మంత్రివర్గముపై శాసనసభవారు అవిశ్వాసమును ప్రకటింపగోరినచో, ముందుగా తగినంత వ్యవధి యొసంగి మంత్రివర్గ మంతటిపైనను, అవిశ్వాసము ప్రకటింపవలెనుగాని, మంత్రివర్గములోని వ్యక్తులపైన అవిశ్వాసము ప్రకటింపకూడదు.

## ఎన్నుకోబడని మంత్రులు!

శాసనసభవారిచే ఎన్నుకొబడని మంత్రులు సాధారణముగా సమర్థజ్ఞులగు అధికారులుగా నుందురు. కొన్ని విషయములలో గవర్నరునకు ప్రత్యేకాధికార ముండవలయును. తన వ్యవహారములలో అవసరమునకు పనికివచ్చునధికార మాతని కుండవలయును. శాసనసభయొక్కయు మంత్రివర్గముయొక్కయు తీర్మానములను త్రోసిపుచ్చుటకు గవర్నరుకు అధికారముండవలయును.

## మంత్రివర్గ సమావేశములు

ఒక్కొక్కప్పుడు మంత్రివర్గమువారి సమావేశములన్నిటిని గవర్నరధ్యక్షత వహించుటయే పాటి మంత్రివర్గమువారి కార్యదర్శి సివిల్ సర్వీసునకు చెందిన యుద్యోగస్థుడు. గవర్నరు కొన్ని సభలకు వెళ్లకపోయిననూ సభా వ్యవహారములను గూర్చి యాతనికి పూర్తియయినట్టియు నిష్పక్షమైనట్టియు వివరముల దెలుపుటకు నియమింపవలెను. అధికసంఖ్యాకులచే ఆమోదింపబడిన విధానము స్వల్పసంఖ్యాకుల యామోదముతో వారుకూడా బాధ్యతవహించుచే అమలులోనికి రావలయును.

## సర్టిఫికేటు అధికారము.

తన మంత్రివర్గమును వారి నిర్ణయమును త్రోసిపుచ్చుటకు గవర్నరున కట్టిసందర్భముల యందు చట్టముప్రకారము హక్కుగలదో అట్టి సందర్భములందు శాసనసభవారి వోటునకు లోబడియున్న ఖర్చును తానే స్వతంత్రించి చేయుటకును, సర్టిఫికేట్ అధికారము మూలకముగా చట్టములను గావించుటకును గవర్నరుకు అధికారముండవలయును.

మంత్రివర్గములో స్వల్పసంఖ్యాక సంఘములకు ప్రాతినిధ్య మొసంగుటకు ప్రత్యేక నిబంధనలను గావించుటకు వీలులేదు.

## లాఅండు ఆర్డరు ప్రజాయత్తము కావలెను.

రాష్ట్రప్రభుత్వముయొక్క శాఖలన్నిటియొక్క పటుత్వము లాఅండు ఆర్డరుపైనె నాధారపడియున్నది. పోలీసుపరిపాలన సరియైనరీతిని జరిగిననే యితర శాఖలు పనిచేయుటకు వీలుండును. పోలీసుశాఖను మార్చక, యితర శాఖలను మాత్రము మార్చుటవలన స్థితిగతులు సరికాక [illegible] ఈ హేతువుచే రాష్ట్రములలో స్వపరిపాలన యొక్క [illegible]

జమీందారి రైతు
29—6—1930
ఆదివారము.

## జస్టిసు పార్టీ జమీందార్ల ప్రాబల్యము.

ప్రజాహిత పక్షమని పేరు పెట్టుకొనియున్న మదరాసు జస్టిసు పక్షము నిరంకుశులగు భూస్వాముల స్వామ్యమగుట మనదేశ దురదృష్టము. స్వర్గీయులగు పానగల్లు రాజాగారు తామీసంఘమునకు నాయకులైనది మొదలు యీపక్షమును జమీందార్ల వశము చేయు ప్రయత్నములు ప్రారంభింపబడినవి. అనవసరముగా తమ కొసగబడియున్న భూస్వాముల స్థానములు చాలవనియు, ప్రజాప్రతినిధులుగా గూడ జమీందార్లు శాసనసభల నాక్రమించినచో తమ పనుల చక్కబెట్టుకొనుట కవకాశములు కలుగుననియు వీరు బోధించిరి. నాయకత్వము గూడ జమీందార్ల చేతిలోనే యుండవలయునని వీరి సంకల్పము. వీరి మరణానంతరము పిఠాపురము మహారాజాగారికీపదవి నియ్యనుద్దేశింపబడినది. కాని కొన్ని కారణములవలన ఆ ప్రయత్నమప్పుడు సఫలము కాలేదు. తాత్కాలికముగా సంవత్సరకాలము మునుస్వామి నాయుడుగారికి అధికారము లభించినది. తాముచేసిన తప్పును గుర్తెరిగి తమకు నాయకత్వమువహించుటకు మరల జమీందార్లకొరకన్వేషించుచున్నారు. కాస్మొపాలిటన్ క్లబ్‌నందు యిటీవల సమావేశమగుచున్న కార్య నిర్వాహక వర్గము వారు యీ పదవికి చెట్టినాడు రాజాగారి నాశ్రయింప నిశ్చయించినట్లు తెలియుచున్నది. రానున్న ఎన్నికలకు అభ్యర్థుల నిలబెట్టుటకు జమీందార్ల ప్రాముఖ్యమతిశయముగాగల ఒకకమిటీ నేర్పరచిరి. వీరు తమ పక్షముతరపున నిలువబోవు అభ్యర్థులపేర్లు త్వరలో ప్రకటింపబడ

నేడు దేశమంతటి నూగించుచున్న రాజకీయాందోళనముపట్ల యీ పక్షము వారికిగల వ్యతిరేకాభిప్రాయములనటుండనిచ్చి జమీందార్ల ప్రాబల్య మేర్పడుట వలన ప్రజలలో యీపక్షము నెడల సందేహము, భయము నేర్పడుటకు అవకాశము కలుగుచున్నది. ఈపక్షమువలన తమ ప్రస్తుత స్థితి బాగగుటకుమారు తమహక్కులకు సయితము ఎక్కడభంగము వాటిల్లునో అని రయితులు భయపడవలసినట్లేర్పడినది.

అట్టి భయమున కవసరము లేదని ధైర్యముతో, అధికారముతో చెప్పగల పక్షనాయకు లెవరైననున్నయెడల యీ క్రింది ప్రశ్నలకు జవాబు ప్రసాదింప ప్రార్థితులు.

i. లోకలుబోర్డుల చట్టము సవరింపబడుటకు పూర్వము సెలెక్టు కమిటీలో 'లాండుసెస్సు' ను గూర్చి రయితుల కనుకూలముగ తేబడిన సవరణలకు మీ పక్షమువారు ప్రతికూలముగ ఓటుచేసి యుండలేదా !

ii. మీరు సర్కారువారితో కలసి జమీందార్లకు సహాయము చేయుటకై మునుపు జమీందారు, రైతు చెరిసగము చెల్లిస్తూవుండిన 'సెస్సు'కు బదులు రైతు మాత్రమే చెల్లింపవలసినట్లు లాండుటాక్సును విధించుటకు తోడ్పడలేదా ?

iii. ఎస్టేట్సులాండు చట్టము సవరణకు వచ్చునప్పుడు మీపక్షము ఎవరి తరపున పనిజేసెదరు ? శిస్తురిమిషను యిచ్చు అధికారము చట్టములో ఉండవలెనందురా? జమీందారు అనుగ్రహాధీనముగా నుండిన మంచిదని తలతురా ? జలాధారముల మరమ్మతు విషయమై చట్టమునకు సవరణ లవసరమందురా లేదందురా?

iv. జమీందార్లు ప్రజాస్థానముల నాక్రమించుచున్నప్పుడు ప్రత్యేక నియోజక వర్గముకూడ వారికి ఉండవలసినదేనా? ఈ విషయమై సైమను సిఫార్సులగూర్చి మీ యభిప్రాయమేమి ?

---

## నెల్లూరు నాయకులకు శిక్ష.

శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యగారికి నాలుగునెలలు విడిఖైదు.

యీనెల తే 25 ది ఉదయము ఎనిమిది గంటలకు నెల్లూరు స్టేషను సబ్ మేజస్ట్రేటువారి కోర్టులో వెన్నెలకంటి రాఘవయ్యగారికేసు విచారణ జరిగినది. 143. 114. ఇండియన్ పీనల్ కోడ్డు 74 సాల్టుచట్టము క్రింద నేరము మోపబడి మూడునెలలు విడిఖైదు 100 రూపాయలు జుల్మానా చెల్లించనిచో నాలుగు వారములు విడిఖైదు విధింపబడినది.

శ్రీ కస్తూరిదేవి విద్యాలయ స్థాపకురాలు పొణకా కనకమ్మగారికి ఆరునెలలు విడిఖైదు.

యీనెల తే 23 ది సంతపేట సారాయింగడివద్ద పికెటింగుచేసినందులకు అరెస్టుచేయబడిన శ్రీమతి పొణకా కనకమ్మ, ఓరుగంటి మహాలక్ష్మమ్మ తాయారమ్మ యింకా కొందరు నాయికులకేసు, తే 26 ది నాడు నెల్లూరు సబ్‌మేజస్ట్రేటువారి కోర్టులోవిచారణజరిగి ముద్దాయిలలో మైనరులున్నందున కేసు డిస్ట్రిక్టుమేజస్ట్రేటువారి కోర్టుకంపబడినది కనకమ్మ, మహాలక్ష్మమ్మ, తాయారమ్మగార్లకు చెరి ఆరునెలలు విడిఖైదు విధింపబడినది. పెనుగొండ వెంకటాచలమయ్యకు నాలుగేండ్ల కాలము బోర్స్టలు పాఠశాలలో నుండవలసినదిగా శిక్షవిధింపబడినది.

ఇప్పటివరకు నెల్లూరుజిల్లాలో జైలుకు వెళ్లిన వాలెంటీర్లసంఖ్య షుమారు 230.

---

వెంకటగిరి తాలూకాబోర్డు అత్తివరము ఫిర్కా ఎలెక్షను రైతుల అభ్యర్థి విజయము.

అత్తివరము ఫిర్కాలో జమీందారుఅభ్యర్థి పొల్యూరు రాఘవరెడ్డిగారికి 126 ఓట్లును రైతుల అభ్యర్థి గుజ్జలపూడి వేంకటసుబ్బానాయుడుగారికి 206 ఓట్లును వచ్చుటచే రైతుల అభ్యర్థియే గెలిచెను.

శ్రీమాన్ విశ్వనాథదాస్ మహాశయోగారికి ఒకయేడాది కఠినశిక్ష.

శ్రీ విశ్వనాథదాసు గారిని 143 117 ఉ॥ చ॥ 74 సెక్షనుల క్రింద అరెస్టుచేసిరి, బరహాంపురము సబ్ మేజస్ట్రేటువారు యేడాదికఠినశిక్ష విధింపబడినది.

# ఐరోపీయులు డొమినియన్ స్టేటసును గోరుట.

సైమను నివేదిక ఎవరికిని తృప్తిని గూర్చలేదు.

# వేంకటగిరి ప్రభువుల దుబారాలు.

యూరేషియన్ దంపతులకు శిక్ష.

మైలాపూరు యందు యూరేషియను దంపతులు ఇంటిపని చేయు ఒక పేపోరీ బాలిక బాగాపని చేయలేదని ఇనుప కమ్మితో వాతవేసిరి. ఈ నేరమునకై విచారింపబడి భార్యాభర్తలిద్దరు శిక్షకు పాత్రులైరి.

సైమను నివేదిక దేశమున అతృప్తిని గూర్చుట

సైమను నివేదిక మితవాదులలో మితవాదులను గూడ తృప్తిపరుపజాలక పోయినది. అందరు దీనిని తిరస్కరించవలెనను చున్నారు. ఇంగ్లండులో లేబరు పక్షపత్రిక చాల అతృప్తిని గూర్చుచున్నదని వ్రాయుచున్నది. ప్రభుత్వము త్వరలో ప్రకటనమును గావింపవలయునని కోరుచున్నారు. ఒక నివేదికను మహాత్మునికి అందజేసిరి.

ఎస్టేటు ల్యాండు ఆక్టు.

ఎస్టేటు ల్యాండు ఆక్టు సవరణకు వలయు సలహాలను గూర్చి అందరు కలెక్టర్లను గవర్నమెంటు వారు అభిప్రాయ మడిగినట్లు తెలియుచున్నది.

రాజీనామా పెట్టితే డిస్మిసాట!

కోటపోలూరు గ్రామమునసబు బద్దెపూడి వేంకటనారాయణరెడ్డిగారు తనయుద్యోగానికి పెట్టిన రాజీనామా నంగీకరించక "ఎందుకు డిస్మిసు" చేయకూడదో సంజాయిషీ చెప్పమని యిచ్చిన నోటీసును గూర్చి యీ నెల 17 వ తేదీ గూడూరు సబ్ కలెక్టరువారి వద్ద విచారణ జరిగినది. కరణమును, గ్రామమునసబునుగూడ విచారించినారు. వారు సత్యాగ్రహులకు భోజనము పెట్టినందుకు అపాలజీ కోరలేదు. రాజీనామాల నుపసంహరించుకొనలేదు. యిందుపై రాజీనామాల నంగీకరించక డిస్మిసు చేసిరని తెలియుచున్నది.

వేసవివిశ్రాంతికి 2 లక్షలు ఖర్చు.

వేంకటగిరి సంస్థానమువారు ఎండలకు తట్టుకోలేక బెంగుళూరులో చలువలారగిస్తున్నారు. వీరిఖర్చుల బడ్జెటు రెండుమూడు లక్షలుండవచ్చునని ఆర్థిక శాస్త్రవేత్తలు అంచనా వేయుచున్నారు.

పోలోగుర్రాలఖర్చు.

వేంకటగిరి సంస్థానమువారి పోలో గుర్రాలకు శిక్షణ గరుపుటకు బొంబాయినుండి ఒక యుద్యోగిని పిలిపించినారట. వీరిజీతము నెల 1 కి మూడు వాలుగువందలు. దనద్యుమ. దివానుకు నె... నెల జీతంలో నింకొక పెద్ద ఉద్యోగ మునకుండున్నారు.

వేంకటగిరి తాలూకాబోర్డుకు తడకపల్లినుండి బద్దెపూడి వీరారెడ్డిగారిని పోటీచేయమన్నారనిరి.

జమీందారుకు రైతేపోటీ.

వేంకటగిరి కుమారరాజాగారికి పోటీగా తాలూకాబోర్డు మెంబరు పదవికి జనంపు ఫిర్కాలో తమరైతు అభ్యర్థిని పోటీ చేస్తారని తెలియుచున్నది.

జయంతి సూరమ్మగారికి శిక్ష.

బరంపురమునందు కాంగ్రెసు ప్రచారకు రాలు శ్రీమతి జయంతి సూరమ్మగారు విచారింపబడి 6 నెలల శిక్షవిధింపబడినది. బీ తరగతి యిచ్చిరి.

## రానున్న ఎన్నికలు— జమీందారి రైతుల కర్తవ్యము.

జూలై నెలలో జరుగనున్న జమీందారీ రైతుల మహాసభ [illegible] పక్షప్రతినిధిని నిర్ణయించు వరకు

ఎవరికిని వాగ్దానము చేయకుడు.

తర్వాత సర్వ శక్తుల ఉపయోగించి జమీందార్లకు భయపడక మీ ప్రతినిధిని

గెలిపించుడు!

బొంబే ఐరోపీయులు డొమినియన్ స్టేటసును గోరుట:—

బొంబాయి ఛేంబర్ ఆఫ్ కామర్సు అధ్యక్షుడు అలెక్ గ్రోవిగారు ఇండియన్ ఛేంబర్ ఆఫ్ కామర్సు అధ్యక్షునికి ఇట్లు వ్రాసిరి—డొమినియన్ స్టేటసును పొందుటకు సహేతుకమైన ప్రతి ఆదర్శమునందును భారతదేశమునకు బొంబాయి ఐరోపీయ సంఘమువారు సానుభూతిని తెలిపెదరు. మరియు యీ సంఘమువారు యీ సమస్యా పరిష్కారమునకు రాజీభావమే ప్రధానమని భావించుచున్నారు. రౌండుటేబిల్ సభయందు డొమినియన్ స్టేటసు గూర్చి చర్చింపబడునని ప్రకటించి రాజకీయ ఖయిదీల విడుదలకలయును దానికి ప్రతిగా సత్యాగ్రహము విరమింప బడవలయును,

ఆంధ్ర కాంగ్రెసు సంఘములు అశాస్త్రీయములు

ఆంధ్ర కాంగ్రెసు సంఘములు, వాలంటీర్లు అశాస్త్రీయములని మదరాసు ప్రభుత్వము వారు ప్రకటించిరి. ఉభయ గోదావరి కృష్ణలు, గుంటూరు సంఘములు ప్రస్తుతమున నిషేధింప బడినవి.

గాంధీటోపీల నిషేధము.

షోలాపూరులో గాంధిటోపీలను తీసివేయుటలేదని ప్రభుత్వము ప్రకటించుచున్న మిలిటరీవారు బళ్ళారి పాస్యా రైల్వే స్టేషనులో ఆగగానే ప్రయాణీకుల నెత్తిపై టోపీలను బండ్లలోనుండి లాగివేయుచున్నారని ఒకరు బొంబాయి క్రానికల్ లో వ్రాయుచున్నారు.

గుంటూరు పరిసరములందు ఎవరుగాని గాంధీటోపీలను ధరించరాదని కలెక్టరు దొరగారు ఒక వుత్తర్వుల సాదరు చేయించిరి.

144 ప్రయోగము.

యీ సెక్షను బలిదపట్టణములందు ప్రవేశపెట్ట బడినది. బొంబాయిలోగూడ ప్రవేశపెట్టబడినది. బొంబాయిలో వాలెంటీర్లందరు పెరేడుచేసి పండిత మోతీలాల్ గారికి సెల్యూటు చేయుచుండ పోలీసు వచ్చి లాఠీలతో మోది చెదరగొట్టిరి. 300 మందికి పైన గాయములు తగిలినవి. ఇందు కొందరు స్త్రీలు గూడ గలరు.

సంయుక్తరాష్ట్రమున సత్యాగ్రహము.

లక్నోలో ఒసంగబడిన 144 తిరస్కరించబడినది. ఇంతవరకు యీ రాష్ట్రమునం 750 మంది చెరసాలకు పంపబడిరి. జవహర్లాలు నెయినీనందు కులాసాగానున్నారు. ఇతర ఖయిదీల కొసంగని ప్రత్యేక సౌకర్యముల వీరును నిరాకరించి ఆదర్శ ప్రాయులైరి.

ఈజిప్టు నూతన మంత్రివర్గము.

ఇస్మాయిల్ సిద్కి పాషాగారు రాజకీయములతో సంబంధములేని ఒక మధ్యస్థమైన మంత్రివర్గమును ఏర్పరచిరి. పార్లమెంటుసభ్యులు దీనితో పోరు సలుపుటకు ప్రాతమంత్రి నాహాస్ పాషాగారు నిర్ణయించుకొనిరి. కాన క్రొత్తమంత్రి పార్లమెంటును రద్దుచేసిరి.

236 అంతర్జాతీయ పత్రములలో చేవ్రాలు చేసిన మంత్రి.

ఫ్రెంచి ప్రధానిగానుండిన బ్రియాండుగారు గత 10 ఏండ్లలో 236 అంతర్జాతీయ ఒడంబడిక పత్రములలో పరాసు ప్రభుత్వపక్షమున సంతకం చేసిరి. ఇంత స్వల్పకాలములో ఇట్లెవరుగాని గావించి యుండలేదు. మరియు ఏదో ఒక శాఖాధికారిగా మంత్రివర్గమున ఉండనే ఉంటున్నారు.

బాంబు ప్రేలుట.

పంజాబునందు 7, 8 పట్టణములలోను లాహోరు మొదలగు పట్టణములలోను కొన్ని బాంబులు ప్రేలినవి. కొన్నిచోట్ల కొందరుపోలీసులకు గాయములు తగిలినవి. యీసందర్భమున చాల అరెస్టులు జరుగుచున్నవి.

పోస్టల్ రన్నరు హత్య.

బెంగాలులో విప్లవసంఘమునకు చెందిన కొందరు ఒక పోస్టలు రన్నరును మార్గమధ్యమున చంపి అందలి ధనము నపహరించుకొని పోయిరి. యింతకుముందు మరియొక ఘో[illegible]

సంఘాల్యాక సంఘము లుండును. గా, అర్థను, భూమి శిస్తు యీ శాసనసభ అధికారములో నుండవు. యీ రాష్ట్రీయమునకు శాసననిర్ణయము ఆ శాసనసభకు పన్నులు వేయుటకును, ఖర్చులను మంజూరుచేయుటకును అధికారములు కలుగును.

### భారత శాసనసభకు పరోక్షమగు ఎన్నికలు.

ప్రస్తుత భారతశాసనసభకు బదులు ఫెడరల్ అసెంబ్లీ అను సభను భారతదేశములో యేర్పాటుచేయవలెను. రాష్ట్రీయముల శాసనసభలును బ్రిటిషు ఇండియాలోని యితర భాగములును జనాభా ప్రకారము ఈసభ్యుల నెన్నుకొనును. దామాషా పద్ధతి ప్రాతినిధ్యసిద్ధాంతము ననుసరించి రాష్ట్రీయములు ఫెడరల్ అసెంబ్లీ సభ్యులనెన్నుకొందురు. రాష్ట్రీయములో ఎన్నికదారుడైన ప్రతివాడును అభ్యర్థిగానుండవచ్చును. ఈసభ్యులకిచ్చు అలవెన్సులు రాష్ట్రీయముల ఖర్చు ఖాతాకే చేర్చబడును. వాటిని వోటుచేయుటకు వీలులేదు. రాష్ట్రీయ శాసన సభలు యేర్పడగానే అధ్యక్షుని యెన్నుకొని తరువాత ఫెడరలు శాసనసభ సభ్యుల నెన్నుకొనవలెను. ఈశాసనసభ 5 సంవత్సరములవరకు అమలులో నుండును. రాష్ట్రీయ శాసనసభ రద్దయి[illegible] ఫెడరల్ సభ్యులు మారరు. కాని క్రొత్త ఫెడరల్ శాసనసభ నెన్నుకొను సమయము వచ్చినప్పుడు, అప్పుడు అమలులోనున్న రాష్ట్రీయ శాసనసభ రెండు సంవత్సరములకంటె తక్కువ కాలము క్రిందట నెన్నుకోబడినదో, యింకా 5 సంవత్సరములవరకు రాష్ట్రీయముయొక్క పక్షమున మాట్లాడుటకు అసెంబ్లీకి సభ్యులను ఎన్నుకొనుటకు అధికారము కలిగి యుండవలయును. మరియు గవర్నరు శాసనసభను 7 సంవత్సరములవరకు పొడిగించవచ్చును.

దామాషాపద్ధతి ప్రాతినిధ్యమే ఉత్తమమైనది. శాసనసభలో 250, 280 సభ్యు లుండవలెను. అనగా 10 లక్షలకు దాదాపు ఒక సభ్యుడుండును. భారత సంస్థానములు సమాఖ్యలోనికి వచ్చినప్పుడు 300-400 సభ్యులు కూడ నుండవచ్చును.

### సభ్యుల బలము.

గవర్నరుజనరలు కార్యనిర్వాహకసభ్యులు అధికారికీత్యా సభ్యులుగా నుందురు. వీరుగాక గవర్నరుజనరలు రాష్ట్రీయ ప్రతినిధులు గాక 12 గురు శాస్త్ర ప్రవీణులను నియమింపవచ్చును. పశ్చిమోత్తర సరిహద్దు రాష్ట్రీయముల గవర్నరుచే నియోజింపబడిన ముగ్గురు మహమ్మదీయులును, ఒక్క హిందువుకూను సభలోనుందురు. బెలుచిస్థానముయొక్క ఛీఫ్ కమీషనరు ఒక్కని నియోజించును. అజ్మీరు మేర్వారా ఛీఫ్ కమీషనరు ఒక్కని నియోజించును. ఢిల్లీసభ్యుడు మునిసిపల్ సంఘము, జిల్లాసంఘములవారిచే నెన్నుకొనబడును. వెనుకబడిన భూ భాగములనుండి గవర్నరు జనరల్ 11 గురు సభ్యులను నియోజించును. శాసనసభలలో నిమ్నజాతులు కాక మహమ్మదీయేతరులు నూటికి 50 మంది నిమ్నజాతులు 8 సిక్కులు 2 మహమ్మదీయులు 28 భారత క్రైస్తవులు 1కంటె కొంచెము హెచ్చు, ఆంగ్లోయిండియనులు 1 కంటె కొంచెము లగ్గు. యూరోపియనులు 10 సభ్యులుండవలెను. రాజీనామాలిచ్చినవారి బదులును చనిపోయినవారి బదులును రాష్ట్రీయ గవర్నరులు తమకు సరిగా రాష్ట్రీయాభిప్రాయమును వ్యక్తము చేయగలరని తలచు వారిని నియోజించవలెను.

### స్టేట్ కౌన్సిల్.

భారత శాసనసభలో లేనివారిని సమావేశపరచుట మాత్రమే స్టేట్ కౌన్సిలును పాలించవలెను. కాని ఈ సభకు ఎన్నికలు శాసనసభలచే జరుపబడవలెను. ఈ సభ 7 సంవత్సరములవరకు అమలులోనుండును.

### ఫెడరల్ శాసనసభయొక్క అధికారములు.

భారత దేశమున కంతటికి పన్నులువేయు శాసనములుచేయు అధికారము కార్యనిర్వాహకవర్గమువారిమీదనే యుండును. సర్టిఫైచేయు అధికారము గవర్నరు జనరలుకు ఉండును. వోటుచేయదగినవాటికిని, వోటుచేయదగనివాటికిని విభాగము యిప్పుడున్నట్లే యుండును. కాని ఏమియు మారదు. ఆర్థిక స్థాయిసంఘములో గాని పబ్లిక్ అకౌంట్సు సంఘములోగాని మార్పేమియు నుండదు.

### రాజప్రతినిధి కార్యనిర్వాహక వర్గము.

ద్వంద్వ ప్రభుత్వము యింగమాత్రమును పనికిరాదనియు బలీయమగు ఒక్క ప్రభుత్వమే ప్రభుత్వముచేయవలెననియును గవర్నరు జనరలు ప్రభుత్వమునకే అధ్యక్షుడుగానుండును. కార్యనిర్వాహక సభ్యులను గవర్నరు జనరలు యెన్నుకొనవలెననిగాని, యిప్పటి మాదిరిగా రాజుగారి వలన నియమింపబడను. కార్యనిర్వాహక సంఘములోని ముగ్గురు సభ్యులు 10 ఏండ్లు అనుభవముకల ఉద్యోగియులైయుండవలెనని శాసనములో నుండనవసరములేదు.

### కేంద్రప్రభుత్వము, రాష్ట్రీయములు.

రాష్ట్రీయములకును కేంద్రమునకును సహకారమత్యావశ్యకమనియు, దేశాభివృద్ధికాయకములగు వ్యవసాయ విద్యావైద్యవిభాగములకు వ్యవసాయపరిశోధన సంఘము మొదలైన వాని సాయము నధికరించి సమకూర్చవలెను. కేంద్రసంఘ మాత్రము యూరోపియనులకును, ఆంగ్లోఇండియను విద్యనిచ్చు విషయమున పెక్కువ తోడ్పడగలదు. విశ్వవిద్యాలయములు కూడ కేవలము రాష్ట్రీయములు కావుండవలెను. రాష్ట్రీయములందు బాధ్యతాయుత ప్రభుత్వము రాగానే, సి. ఐ. డి. శాఖకును, పోలీసుశాఖకును పరస్పర బాంధవ్యము పదలును గావున, పోలీసుశాఖను రాష్ట్రీయముల పరగతము చేయుచో సి. ఐ. డి. శాఖమాత్రము గవర్నరు జెనరలు అధీనమున నుండవలయును.

### హిందూదేశ సంరక్షణ.

బ్రిటను ఇండియాలు యీమధ్యనుభ్యమైన సమస్యను పరిష్కరించుటలో తమ రాజనీతి నంతను వినియోగించు టవసరము. బ్రిటిష్ వారికి బదులుగా హిందూ సైన్యాధికారులని యమించుటలో ఖలేశమైన చిక్కు కలదు. చివరకు పూర్తిగా హిందూ సైన్యమే తయారగునట్లు చేయవలెను. సద్దేశ్యమును కొనసాగించుటకు ప్రయత్నములు జరుగవలెను. ఆచరణలో కష్టములు పెక్కులుగలవు. కావున తొందరపడి మొత్తముగా బ్రిటిష్ వారిని తొలగించి హిందువులనియమించుట అపాయకరము. హిందూదేశమునకును, వెలుపలనున్న విపత్తులకును మధ్య నిలిచియున్నది సైన్యమే. హిందూ సామ్రాజ్య రక్షకతను మనమునందుంచుకొన్నచో పార్లమెంటు సైన్యము పరులకరగతముచేయుట తలపరానిది. ఎన్నికలవలన ఏర్పడిన శాసనసభల మంత్రులకు బ్రిటిష్ వారితో కూడుకొన్న సైన్యము నొప్పజెప్పుట దుస్సాధ్యము. ప్రస్తుత భారతీయోద్యోగులనుండి ఉన్నతపదవులకు తగిన సైన్యాధికారులు సిద్ధము కావాలెను. తగిన శిక్షణను అనుభవమును పొందిననే గాని, అట్టి పటాలము తమ సామర్థ్యము నన్నిపోరులలో నిరూపించిననేగాని, హిందూయోద్యోగులు సైన్యములందు జయముల గూర్చి ఉన్నతాధికారముల కర్హత సంపాదించిననే గాని, సంపూర్ణముగా సజాతీయమైన హిందూ సైన్యము చూపుమేర లోనికి రాజాలదు. అప్పుడుకూడ హిందూవాభివృద్ధి విధానము పూర్తియగుటకు సంవత్సరములుపట్టును.

(సశేషము.)


కలరా! కలరా!! కలరా!!!

కలరా జాడ్యమెంతదారుణ స్థితియందున్నను

వైద్యరత్న పండిత డి. గోపాలాచార్యుల వారి

కర్పూరాద్యరిష్టము!

విషూచి సంజీవిని వటి

అసమానముగ తృప్తిగనపరచునని 32 వత్సరములుగ యావద్భారతవర్షమునందును విశేషఖ్యాతినందుచున్నది. కలరా సంభవించిన ప్రాంతముల వీనిని ముందుగనే సేకరించి యుంచుకొనుట యుక్తము.

వెల సెట్టు 1కి రు 1-9-0.

ఆయుర్వేదాశ్రమము,

151. గోవిందప్ప నాయకవీధి గపాలుపెట్టె 287 మదరాసు.

తంతి విరునామా:—పండిట్ మదరాసు.

## తాలూకాబోర్డు ఎలెక్షన్‌లో గూడా వేంకటగిరివారి జోక్యమా?

"రాముడు"

జమీందారుల అధికార దుర్వినియోగముతో లోకల్‌బోర్డులకు ప్రస్తుతమున్న స్వాతంత్రములుకూడ అడుగంటిపోవుచున్నవి. మా వెంకటగిరి తాలూకాబోర్డు ప్రారంభించిన నాటనుండి కుమారరాజాగారి ఆధిపత్యముతో స్వార్థపరుల వాంఛలు నిరాఘాటముగా నెరవేరుచున్నవి. ఈబోర్డులోని స్వాతంత్రప్రియులగు ఒకరిద్దరు మెంబర్లుదక్క తక్కినవారందరును జమీందారుగారి యిష్టానుసారము నడుచుకొనవలసినవారే. దీనికి రహస్యములు విశేషము కాబట్టి స్వాతంత్ర పక్షమువారిని బోర్డులోనికి రాకుండా చేయుటకు జమీందారుగారును వారి ఉద్యోగగణమును సర్వవిధముల ప్రయత్నింతురు.

అత్తివరము ఫిర్కా మెంబరు పదవి కాళీపడినది. దీనికి స్వాతంత్ర పక్షమువారికిని, జమీందారుపక్షమువారికిని పూర్తిపోటి యేర్పడినది. స్వాతంత్రపక్షమువారిలోని అభ్యర్థులు పోటీమానుకొని ఆపక్షమునుండి ఒకరినిమాత్రమే పంపునట్లు రాజీగా తీర్మానించుకొనిరి. కావున 4, 5, గురు అభ్యర్థులలోని యిద్దరికి మాత్రమే పోటీయేర్పడినది. ఒకరు జమీందారుగారి అభ్యర్థియు, మరొకరు స్వాతంత్ర పక్షమువారి అభ్యర్థియు.

స్వాగంత్రపక్షమువారి అభ్యర్థిని గెలుపొందించవలయుననియే యెల్లరికిని ఉద్దేశ్యమున్నను అన్నిటికి తెగించినవారు మాత్రమే జమీందారుగారి ఆజ్ఞలను తిరస్కరించి అవిధేయులై తమ పక్షమువారిని కృషిసల్పిరి.

మరొకతెగవారు జమీందారుని ఉద్యోగస్థుల నిరంతర దౌష్ట్యములకు తాళవలసిన వారగుటచే స్వాతంత్రపక్షమువారికి సమర్థకము చెప్పకొనిఆఉద్యోగుల ...దతాడనకు లోనుగావలసిన వారగు...రు.

"జమీందారీరైతు" పత్రికా ప్రచారమున ఈయెలెక్షను సమయముననే అత్తివరము ప్రాంతమున కొన్ని గ్రామములు జూచుకొని యెన్నికరోజున నేను అత్తివరము వచ్చుటతటస్థించినది. నేనుతిరిగినగ్రామములలోని రైతులను దివాన్ పేష్కారొక వంకను, రివిన్యూ యిన్స్పెక్టరు, తహశీలుదారు, జమానులు, అడవుల ఉద్యోగులు, వీరందరు గ్రామములనుచుట్టుముట్టి రైతుల స్వాతంత్రముల నరికట్టి వారిష్టము వచ్చినట్లు బెదరించుచూ ప్రచారముచేయుచున్నట్లు రైతులవలన వింటిని. కొన్ని పారుదలకాల్వలు మూసివేసెద మనియు కంచెలు గ్రామస్థుల కివ్వమనియు శిస్తుల ముజరాలు యివ్వబడవనియు మొదలగు బెదిరింపులు చేసినట్లు తెలిసినది.

యెలెక్షన్ రోజున అత్తివరములో జరిగినవిషయములుమాత్రముమనవిచేసెద. పోలింగు ఆఫీసరు జిల్లాబోర్డు వైస్ ప్రెసిడెంటున్నూ, వెంకటగిరి తాలూకా బోర్డు వైస్ ప్రెసిడెంటున్నూ అయిన జూపల్లి వెంకట్రామారావుగారు. వీరు ఆరోజున పక్షపాతములేక చక్కగా ప్రవర్తించిరని మాత్రము చెప్పకతీరదు. అనవసర జోక్యముకు వీరుదిగక బహుచక్కగా ప్రవర్తించిరని చెప్పవలె. అయితే కొందరు చెప్పినదే మనవీరు పోలింగు ఆఫీసరుగా వున్నందున వీరికి సంస్థానములో పలుకుబడి జాస్తియున్నందున యెదుటకువచ్చిన రైతులు వీరిమొగమాటముకు కొంత వెరువవలసిన వారగుచున్నారని మాత్రము చెప్పిరి.

దివాన్ పేష్కారుకారు.

వీరు ఈరోజు యీప్రాంతమున కురాలేదు. యింతకుముందు ప్రతిగ్రామము తిరిగి ప్రచారముచేసినట్లు రైతులవల్ల తెలిసినది.

రివిన్యూయిన్స్పెక్టరులు.

వీరుమాత్రము యిద్దరుముగ్గురు ఈరోజు ఇచ్చటనుండి పూర్తిగా ప్రచారముచేయుచూ ఓటర్లలో తమపలుకుబడివినియోగించుచుండిరి.

ఫారెస్టు ఆఫీసరు.

వీరును, దివాన్‌పేష్కారుగారును, వైస్ ప్రసిడెంటుగారును, అన్నదమ్ములు, అవిభక్త కుటుంబీకులు. వీరుముగ్గురును ఒకచోట ఉద్యోగములు నిర్వహించుట దుర్వ్యవస్థికి కారణములు.

ఈరోజున జమీందారుగారి యిలాకా పూర్తిగా ఇచ్చట పనిచేసినది యీఫారెస్టు ఆఫీసరుగారే. వీరికిపలుకుబడి అపారము. కంచెలు, అడవులు వీరి పాలనలోనివి. యిచ్చట రైతులకు యీరెంటివల్ల కలుగు బాధలు అపారము. వీని వ్యతిరేకించినచో యీప్రాంతపు రైతులగతి చెప్పనలవిగాదు. వెంటనే రైతులు పశుధనమును గోల్పోవలసినదే. తమ కుటుంబములు లేవదీయవలసినదే. యీవిషయములు మరొకమాటు ప్రత్యేకముగా చర్చింతెము. ఫారెస్టు ఆఫీసరుగారిని తాలూకాబోర్డు మెంబరు గారొకరు దర్శించి యెలెక్షన్ విషయమున తామజోక్యము పుచ్చుకొనుట అంత సమంజసముగా లేదని అడుగగా తానేమి చేయగలననియు దివానుగారి ...త్తరపు ప్రకారము తాను జేయుచున్నాననియు వారు శలవిచ్చి తనబాధ్యతను తప్పించుకొనిరి.

వెంకటగిరి సంస్థానమువారు అందరును ప్రస్తుతము యెండలకు తాళజాలక లక్షలు లక్షలు ఖర్చుచేయుచు బెంగుళూరులో చల్లగాలి భోంచేయుచున్నారు. ఈఎలక్షన్‌లో వీరికి జోక్యమున్నదో లేదో తెలియదుగాని రెండవ ప్రిన్సుగారి ఆజ్ఞప్రకారము యిదినిర్వర్తింప బడుచున్నదని ఉద్యోగులు యిచ్చట చెప్పుచున్నారు. నిజముగా వీరిజోక్యమున్నచో యిదియే మాత్రము ఓర్చుకోతగిన విషయంకాదు. రైతులనందరను సమాదరముతో జూచి చక్కగా పాలించవలసినవారు రైతులలో రైతులకు కక్షలుపెంచి ఐకమత్యముచెడగొట్టి ఒకపక్షమును తమచేతిక్రింద బెట్టుకొని మరొక పక్షమువారిని వేరుచేయుట రాజ్యతంత్రజ్ఞతావుండుగాక. న్యాయము, ధర్మము, కాదనిమనవిచేయుచున్నాము. వీరికి సాధ్యమైన యిరువురిని సమాధానపెట్టి తాము యేజోక్యమును లేకయున్న తమగౌరవము యెంత యినుమంచించియుండెడిదో వారు గమనించలేకపోవుట చాలా విచారకరము. స్వార్థపరులగు క్రిందిఉద్యోగస్థుల మాటలను విని అనవసరవ్యవహారములలో జోక్యము కల్గించుకొని రైతుల సానుభూతిని పూర్తిగా గోల్పోవుచు

న్నారు. యికనైనను యిట్టిచిల్లరవిషయములలో తాము జోక్యము పుచ్చుకొనకుందురుగాక. మరొకమాట ఈఅభ్యర్థులిద్దరకును రాజీకుదురబోవు సమయమున దివాన్ పేష్కారుగారు ఆరాజీని చెడగొట్టిరనికూడావిన్నాను. ఇదినిజమే అయినచో యిట్టిఅనవసరజోక్యములు కలిగించికొని జమీందారుగారిపేరును తమపేరును చెడగొట్టుకొనుట సముచితము కాదేమో యని మనవి చేయుచున్నాను.

రైతుసోదరులకు మనవి.

వృథాగా జమీందారీ ఉద్యోగస్తుల మాటలనునమ్మి ఎన్నికలలో పార్టీలు పెంచుకొని ఐకమత్యమును చెడగొట్టుకొని ధనమానప్రాణములు గోల్పోవక జమీందారుగారి సవ్యాజప్రేమను నమ్మక నెల్లూరుజిల్లా జమీందారీరైతు సంఘమున సభ్యులుగాచేరి తమహక్కులను కాపాడుకొని గౌరవ మర్యాదలు నిలుపుకొందురుగాక యని కోరుచున్నాను.

---

## జాబులు.

---

## కల్పితఎరువులు—ఒక అపోహ.

---

బి. వి. సుబ్బారావుగారు

---

శ్రీజమీందారీరైతు పత్రికాధిపతికి:—

రైతు పత్రికనుండి ఉద్ధృతమై మీపత్రికలో 8—6—30 తారీఖున ప్రకటింపబడిన "కల్పితఎరువులు-ప్రభుత్వబాధ్యత" అను వ్యాసము నేనుచదివితిని. అందలి అంశములకు నేను ప్రత్యుత్తరము వ్రాయుచున్నాను. దీనిని మీపత్రికలో ప్రకటింప గోరుచున్నాను.

పైవ్యాసములోని విషయములన్నియు సత్యదూరములును అసందర్భములును అయియున్నవి. ప్రభుత్వ వ్యవసాయశాఖవారు రసాయనశాస్త్రకల్పితములైన యెరువులనుగురించి తమ అభిప్రాయము నొసంగియుండలేదని చెప్పుట సరిగాదు. 1928—29 సంవత్సరపు డైరెక్టరుగారి రిపోర్టుచెప్పుటలో కొన్నిభూసారములకు "నైట్రేట్ ఆఫ్ సోడా" "కాల్సియమ్ సైనమైడ్" మొదలగునవి పనికిరావనిన్ని సల్ఫేట్ ఆఫ్ అమోనియా సూపర్ ఫాస్ఫేట్ మొదలగుకొన్ని యెరువులు కొన్నిభూములకు అత్యద్భుతముగా పనిచేసియున్నవనిన్ని స్పష్టము చేయబడినది. సల్ఫేట్ ఆఫ్ అమోనియా సూపర్ ఫాస్ఫేట్ అను యెరువులు పశువుల యెరువులో కలిపి పొలములకు వేసినచో పంటకు అమితబల కారియగునని నొక్కివక్కాణించియున్నారు. ఎముకలపొడి green manure తో కలిపివేయ వలయుననిన్ని అట్లు పచ్చియాకు యెరువు లభింపనిచో పాటి మన్నుతో కలిపిసూపర్ ఫాస్ఫేట్ ఉపయోగింపవలయుననిన్నీ నాటుఅయినపిమ్మట సల్ఫేట్ ఆఫ్ అమోనియా వేయమనిన్నీ డైరక్టరుగారి నివేదికలో విశదీకరింపబడినది. ఈరసాయనపు యెరువులవలన గలుగులాభములను ఎవ్వరును ప్రచురించియుండలేదనియు వ్రాయబడినవిషయముగొప్పప్రమాదము. పాశ్చాత్య దేశములలో వ్యవసాయశాఖలవారు సల్పు కృషి యింతింతని చెప్పవలనుపడదు. అనుభవమువలన అమృతములైన ఫలములు పడయంగల్గినవారు ఎందరో కలరు. తత్ఫలములు వార్తాపత్రికల ద్వారా దేశమునందు యెల్లెడలను ప్రకటింపబడినవి. ఈరసాయనపు యెరువులవలన గల్గుప్రయోజనములు లెక్కకు మీరియున్నవి.

ఆంధ్రదేశమున ఈయెరువులు అనవసరములని వ్రాయుట కేవలముపొరపాటు. పశువులఎరువు Farm yardmanure మెట్టకు గొప్పప్రయోజనకారియే. ఆకు యెరువు green manure ఎముకఎరువు phosphate రెండవ పక్షము. అయితే ఎముక యెరువు ఇసుకపారు పొలములకు అనుకూలింపదు. రేగటిపొలములలో చాలినంత సున్నమువేసినప్పుడు ఎముకయెరువు నెమ్మదిగా పనిచేసి కొంతలాభకారి గావచ్చును. ఒక యెకరా భూమిసాగుబడి చేయునపుడు ఆవిస్తీర్ణములో అయిదవ పాలుకు సహితము f. y. m. చాలినంత లేనప్పుడున్నూ రైతులు నీలిమొదలైన పైరులు వేసినచో భూమికి సత్తువ వచ్చును. (orgamic manure) లేకుండా రసాయనపు సత్తువల నుపయోగించుచో: అదిరైతులతప్పేకాని వేరుకాదు. అక్కడక్కడ కల్పితపు యెరువులను వాడినందున కలిగిన ఉపద్రవములను గురించి వ్రాయబడినది. అట్టి ఉదాహరణములు నిష్ప్రయోజనములు. యెరువులను ఉపయోగించుట చేతగానప్పుడు వానివలన ఉపద్రవముకలిగినదని చెప్పుట వివేకముగాదు. కొన్నిసందర్భములలో పైరులకు కలిగినవిపత్తులు అవి ఏకారణముచేతనో వాటిల్లియుండిననూ వాని "కల్పిత యెరువు"లపై పెట్టుటచే లాభము లేదు. వ్యవసాయ శాఖవారు కావలసినవారికి "కల్పిత యెరువుల"ను గూర్చి వానిని ఉపయోగించు విధమునుగురించియు సరియైన సలహాయిచ్చుటకు సంసిద్ధులుగా నున్నారు. ఒక్కటేయెత్తున రసాయనసారములు chemical ferti lisers పనికిమాలినవని పత్రికలలో వ్రాయుట దుడుకుతనము. ఏయేభూమికి ఏయేయెరువు పనికివచ్చునో దానినిపరిశీలించి సరియైన సలహానుపొంది అనువైన రీతుల భూమిలోని (organic manures) కు అనుకూలపడునట్లు ఉపయోగించినచో పైరులకు మహత్తరమైన లాభము కలుగుట నిక్కవము. అమోనియా సల్ఫేటున్నూ సూపర్ఫాస్ఫేటున్నూ ఈరెండు వస్తువులున్నూ చేర్చి సరియైన పాళ్ళగా భూములకు వేసినట్లయితే యెక్కువ పంటపండుటయేగాక అధికమైన గడ్డిఉత్పత్తియగును. భూమిలో సున్నమునకు సంబంధించిన ద్రవ్యములున్నపక్షములో పైరెండుయెరువులున్నూ బాగుగాపనిచేయును. భూమిలోని బలమును "కల్పిత యెరువులు" లాగివేయునని చేయు పచారము దుష్ప్రచారము. అమోనియా సల్ఫేటు నాటినవెంటనే ప్రయోగించినయెడల పైరు బాగుగా వృద్ధియగును. కొంతె పెరిగినయెడల వేసినచో పంట బాగుగాపండును. పొటాష్ అను పదార్థమున్నూ సూపర్ ఫాస్ఫేటున్నూ మొక్కకు కావలసినంత బలమునిచ్చును. పొటాషు వేసినచో పుట్టకొక్కులను పుట్టనీయదు. గింజ గట్టిపడును. గింజకుమంచి ఆకారము ఏర్పడును. అమోనియాలోని నైట్రోజన్ అనుపదార్థము ముఖ్యముగా వరిపైరునకు ఎంతోలాభకారి.

---

## అమోఘౌషధరాజములు

అమృతసంజీవిని:—స్వహస్తునకు కల్పతరువు. సమస్త వ్యాధుల నివారించును. కలరా, జ్వరము, దగ్గులు మొదలగు వాటిని తేలు మొదలగు విషకీటక కాటులను క్షణములో నివారించును. మూర్ఛ, అజీర్ణ మొదలగు దీర్ఘవ్యాధులను గ్యారంటీగా పోగొట్టును. ఇక ద్వితీయౌషధమునకన్న యాత్రదవమును చేయగవలెంప ఆవసరములేదు.

గనేరియా కుఠారము:—జలగవంటి యీఘోరవ్యాధిని, మలబడి తీవ్రరూపమును దాల్చిన దాని 10 దినములలో సమూలముగ నిర్మూలించును.

మేహకుష్ఠువు:—ఇది 30 దినములలో బాగుచేయబడును. వారనొప్పులు 10 దినములలో రూపుమాపబడును.

### ఇవిగాక

జ్వరమాత్రలు, భేదిమాత్రలు, వత్సవాతమాత్రలు మొదలగు సమస్త వ్యాధులకు అమోఘమైన మందులు మాదగ్గర గలవు. ధనాశలేక స్వల్ప మూల్యమునకే ఇవి ఒసంగబడగలవు.

వెంటనే మా మందుల పరీక్షించి ఆరోగ్యసంపదను బొందుడు.

దేశిరెడ్డి శేషారెడ్డి,
విశ్రాంతిభవనం, నెల్లూరు.



## నెల్లూరులో

మంచిభోజనమునకు, ఆరోగ్యకరమైన వసతులకు ఆతురపడ నవసరములేదు

## విశ్రాంతి భవనము

గాంధిచౌకు

మీకు సర్వ సౌకర్యములనుగూర్చి ఆనందపరుపగలదు.

విందులకు మొదలగువాటికి

మంచి యేర్పాట్లు చేయబడను

శుభ్రత, సౌకర్యములను స్వల్పధనమునకే గూర్చుట

## మా ఆదర్శము

ప్రొప్రయిటరు
విశ్రాంతి భవనము
గాంధిచౌకు
నెల్లూరు.



భూమండలమునకు దీనిమూలమువనే రోగవిమోచనముకలదు. శరీరములోనికి ద్రావక మెక్కించనక్కరలేదు.
నిమిష మునకే గొప్పగుణము. ఇంతవరకు యిట్టి ఔషధరాజములేదు.

పూచీ—(ఆంధ్రులకు)—పూచీ

మరణాసన్నరోగిని రూఢిగా జీవింపజేయును పూచీ.

5 తులములకు తక్కువ పంపుటకు వీలులేదు

## ఇంజక్షన్ లేహ్యం. (రిజష్టర్డు.)

60 సంవత్సరములలోపు స్త్రీకి గర్భోత్పత్తి కలుగును. పూచీ

40 దినములకు సరిపడు 5 తు॥ డబ్బీ రూ 40—0—0.

ఎట్టి రోగము రొట్టికష్టదశలోనుండినను దివ్యమగు శక్తినిచ్చి రోగముకనుమాపి, దేహములనిల్పునట్టి ధనౌషధము. ప్రపంచములో యిట్టి మహోత్కృష్ట ఔషధ మెవరిచేతను తయారుచేయబడి యుండలేదు. పటాటోప ప్రకటనలనుగాంచి మోసపోయినవారు దివ్యౌషధముల తృణీకరించుటవల్ల గొప్పచిక్కుల నొందెదరు. కుష్ఠురోగములు, కురుపులు, వ్రణములు, సవాయి, సెగజాడ్యములు, మూర్ఛ, పిచ్చి, చెవుడు, మశూచికములు, వాటి అంగవైకల్యములు, గుడ్డి, నపుంసకత్వము, రోగములు చెప్పినట్లు నివారణచేయును. గ్యారంటీ, వేలకువేలు వ్యయపరచి నూతనముగా తయారుచేయబడినది. నిమిషమున కొకసారి రోగిని మంచిస్థితిలోనికి దెచ్చును. పూచీగా ఒక్కమోతాదుకే మంచిగుణము. జర్మనీ, జపాను, ఇంగ్లండు, అమెరికా, యిటలీ, టర్కీ, గ్రీసు, ఫ్రాన్సు, ఆస్ట్రేలియా, ఆఫ్రికా తదితర మహాదేశములందున్న వైద్యాగ్రేసరులు దీని నిర్మాణ రహస్య మెరుంగరు. ఆంధ్ర మండలమునందది మా చేతనే తయారుచేయబడినది. దీనికి మేమే యాజమాన్యులము. దీని గొప్పశక్తికి మేము మిక్కిలి గర్వించుచున్నాము. ఔషధము మూలమున మీరోగము కుదురనిచో మీసొమ్ము మీకు నిరాక్షేపణగా తిరిగి పంపివేయుదుము. వివరములకు రు. 0—2—0 లు స్టాంపును, కేటలాగునకు 1—0—0 న్ని పంపించవలెను. ఆర్డరుతో పాటు సొమ్మున్నూ రోగియొక్క ఫొటో పటములో, పంపించవలెను. అనేకులు ఏజన్సీలీయుడని వ్రాయుచున్నారు. వారిక్రింద నిబంధనలు గమనించవలెను. మదరాసు రాజధానిలోవారు రు 300 లును, యితర రాజధానులవారు రు 500 లును ధరావతు చెల్లింపవలెను. వీరికి ఏజన్సీ లీయబడును. ఇంకను ఏజన్సీ వివరములు కోరువారు రు 0—8—0 లు తపాల బిళ్లలను పంపించవలెను.

విద్యుచ్ఛక్తి కిరణములు యిందు నూతనముగా మిళితము చేయబడియున్నవి. చర్మమూడుటలు, కుంటి, వంకరచేతు పోయిన ముక్కు మరల వచ్చుటలు విశేష సేవమీద జరిగితీరును.

ది జర్మన్ ఇంజెక్షన్ లేహ్య మానుఫేక్చరింగు కంపెని, (రిజష్టర్డు.)
వృద్ధగౌతమి, గాడిలంక, ముమ్మిడివరంపోస్టు. (తూర్పు గోదావరిజిల్లా.
(వ.రా) 5 తులములకు తక్కువపంపబడదు


సంపాదకుడు ప్రకాశకుడు, నెల్లూరు వెంకట్రామానాయుడు శారదా ముద్రాక్షరశాలలో ముద్రింపబడినది నెల్లూరు.